ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 25.06.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు పార్లమెంట్ భవన్ లో రాజ్యసభకు ఎన్నికైన 10 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

2. భారత్ అధ్యక్షతన ఈరోజు జరిగిన 11వ బ్రిక్స్ సదస్సులో ఇంధన భద్రత , సుస్థిరాభివృద్ధిపై సంయుక్త ప్రకటనను ఆమోదించారు.

3. అత్యున్నత నాణ్యత, జవాబుదారీతనాన్ని పాటిస్తూ జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయాలని మంత్రి నితిన్ గడ్కరీ అధికారులను ఆదేశించారు.

4. వెనిజులాలో సంభవించిన వరుస భూకంపాల పట్ల పలు ప్రపంచ దేశాలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశా యి. అవసరమైన సహాయాన్ని అందిస్తాయని హామి ఇచ్చాయి.

**REV. VP- RS OATH**

ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు పార్లమెంట్ భవన్ లో కొత్తగా, తిరిగి ఎన్నికైన 10 మంది సభ్యులతో రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆంధ్రప్రదేశ్ నుండి తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికైన సనా సతీష్ బాబు , విజయ్ చింతకాయల, బాష్యం రామకృష్ణ, జనసేన పార్టీ తరఫున ఎన్నికైన లింగమనేని రమేష్ ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. వీరితో పాటు అరుణాచల్ ప్రదేశ్ నుండి బిజెపి సభ్యుడు తాయ్ తగక్ , ఒడిశా నుండి బిజెపి సభ్యుడు దేబాశిష్ సమంతరాయ్ , తమిళనాడు నుండి

కాంగ్రెస్ సభ్యుడు ప్రవీణ్ చక్రవర్తి, గుజరాత్ నుండి బిజెపి సభ్యుడు రాజేష్ పరమానంద్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు. జార్ఖండ్ నుండి ఎన్నికైన జార్ఖండ్ ముక్తి మోర్చాసభ్యుడు బైద్యనాథ్ రామ్, స్వతంత్ర సభ్యుడు పరిమల్ నత్వాని కూడా ఈ రోజు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

NSD

## BRICS MINISTERS MEETING

భారత్ అధ్యక్షతన హర్యానాలోని గురుగ్రామ్‌లో 11వ బ్రిక్స్ ఇంధన మంత్రుల సమావేశం విజయవంతంగా జరిగింది. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో ఇంధన భద్రత , సుస్థిరాభివృద్ధిపై సంయుక్త ప్రకటనను ఆమోదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... 540 గిగావాట్ల విద్యుత్ సామర్థ్యంతో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద విద్యుత్ ఉత్పాదక దేశంగా అవతరించిందన్నారు. ఇందులో సగానికి పైగా శిలాజ రహిత ఇంధన వనరులేనని , సౌరశక్తి సామర్థ్యం 154 గిగావాట్లకు పైగా పెరిగిందని తెలిపారు.

బైట్ ... మనోహర్ లాల్

NSD

## SHIVRAJ YOGI MEET

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యానవన రంగాన్ని పెంపొందించడానికి లక్నోలో 'క్లీన్ ప్లాంట్ సెంటర్ ' ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. లక్నోలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా శనగలు , ఆవాలు, ఎర్ర కందిపప్పుల కొనుగోలు గడువును పొడిగించారు. జులై నుండి ప్రారంభం కానున్న 'VB-GRAM' ఉపాధి పథకం అమలు గురించి చెబుతూ శివరాజ్ సింగ్ ... పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ బకాయిల ప్రతిపాదనలను వెంటనే పంపాలని కోరారు. ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ , ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలపై ఇరు ప్రభుత్వాలు సంయుక్త కార్యాచరణకు అంగీకరించాయి.

NSD

**GOA-RIJIJU VISIT**

వివక్ష లేని పథకాల ద్వారా మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని , యువత, మహిళల్లో నైపుణ్యాభివృద్ధి , వ్యాపార సామర్థ్యాలను పెంచడమే NMDFC లక్ష్యమని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. దక్షిణ గోవాలో జాతీయ మైనారిటీల అభివృద్ధి, ఆర్థిక సంస్థ లబ్ధిదారులతో మంత్రి సమావేశమయ్యారు. గోవాలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నప్పటికీ , మైనారిటీ నిధులు పూర్తిస్థాయిలో వినియోగం కావడం లేదని , మహిళా వ్యవస్థాపకతను మరింత ప్రోత్సహించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే నకిలీ వార్తలను అడ్డుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.

NSD

**REV. NITIN-GADKARI-MEETING**

తెలంగాణ, జమ్మూ కాశ్మీర్, లడఖ్ రాష్ట్రాల పరిధిలోని జాతీయ రహదారుల ప్రాజెక్టుల నాణ్యత, పురోగతిపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ న్యూఢిల్లీలో సమీక్ష నిర్వహించారు. అత్యున్నత నాణ్యత, జవాబుదారీతనాన్ని పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సకాలంలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి పర్యవేక్షణ వ్యవస్థలను బలోపేతం చేయాలని అధికారులను, నిర్మాణ సంస్థలను మంత్రి కోరారు. రహదారుల మన్నిక , ప్రయాణ సౌకర్యాన్ని పెంచేందుకు అధునాతన నిర్మాణ సాంకేతికతలను ఉపయోగించాలన్నారు. ప్రాంతీయ అనుసంధానం , ఆర్థిక వృద్ధి , పర్యాటక రంగాల అభివృద్ధికి మెరుగైన రహదారులు ఎంతో కీలకమని గడ్కరీ చెప్పారు. ఈ సమావేశంలో సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా కూడా పాల్గొన్నారు.

NSD

**PM SEYCHELLES VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 27 నుండి 29 వరకు సెషెల్స్ దేశంలో పర్యటిస్తారు. ఆ దేశ జాతీయ స్వర్ణోత్సవ వేడుకలకు మోదీ ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఈ వేడుకల్లో భారత రక్షణ దళాల విభాగంతో పాటు రెండు నావికాదళ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి. పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, సెషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీతో

ద్వైపాక్షిక సహకారం, అంతర్జాతీయ అంశాలపై చర్చలు జరుపు తారు. అలాగే అక్కడి జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ప్రవాస భారతీయులతో మోదీ ముచ్చటిస్తారు.

NSD

**GOYAL-FTA-UK**

బ్రిటన్ తో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందం ఇప్పటి వరకు భారత్ కుదుర్చుకున్న వాటిలో అత్యంత సమగ్రమైనదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. జులై 15 నుండి అమలులోకి రానున్న సమగ్ర ఆర్థిక , వాణిజ్య ఒప్పందం సంసిద్ధతను సమీక్షించేందుకు గోయల్ లండన్ లో పర్యటి స్తున్నారు. ఈ ఒప్పందం ద్వారా ఎనలేని ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని, ప్రస్తుతం ఉన్న 48 బిలియన్ పౌండ్ల ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత పెంచేలా వ్యాపార వర్గాలు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని మంత్రి కోరారు. ఈ ఒప్పందం భారత పరిశ్రమల పోటీతత్వాన్ని పెంచు తుందన్నారు. రక్షణ, ఖనిజాల రంగాలలో సహకారం విస్తరిస్తోందని , ఉగ్రవాద నిర్మూలన, ప్రపంచ శాంతి పట్ల ఇరు దేశాలు ఒకే నిబద్ధతతో ఉన్నాయని గోయల్ స్పష్టం చేశారు.

బైట్ ... గోయల్

NSD

**WORLD LEADERS - VENEZUELA EARTHQUAKE**

వెనిజులాలో సంభవించిన వరుస భూకంపాల పట్ల పలు ప్రపంచ దేశాలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశా యి. ఈ విపత్తులో 164 మంది మరణించగా, 971 మందికి పైగా గాయపడ్డారు. బాధితులకు సహాయం అందించేందుకు అంతర్జాతీయ సమాజం ముందుకు వచ్చింది.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ తీవ్ర భూకంపాల వల్ల జరిగిన నష్టం పట్ల విచారం వ్యక్తం చేశారు. వెనిజులా ప్రభుత్వానికి, ఆ దేశ ప్రజలకు, ముఖ్యంగా ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సామాజిక మాధ్యమం ద్వారా త మ గాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ... ఈ కష్టసమయంలో భారత్ , వెనిజులాకు అండగా ఉంటుందని, అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని మోదీ హామీ ఇచ్చారు.

NSD

**EVE PREZ - VP - PM - KOLKATA**

కోల్‌కతాలో నిన్న గోడౌన్   పైకప్పు కూలిన ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు.

NSD

**SANJIO EP-I 25.06.2026**

**REV. NITIN-GADKARI-MEETING**

Union Minister for Road Transport and Highways, Nitin Gadkari has reviewed the quality, maintenance, and progress of National Highway projects covering 4 thousand 931 kilometres in Telangana, 2 thousand 35 kilometres in Jammu and Kashmir, and 804 kilometres in Ladakh in separate review meetings in New Delhi. During the meetings, Mr Gadkari assessed the status of ongoing projects, maintenance activities, and measures being adopted to ensure the delivery of safe, efficient, and durable highway infrastructure. He emphasized the need to accelerate project implementation while maintaining the highest standards of quality and accountability.

The Minister also directed officials and executing agencies to strengthen monitoring mechanisms and to ensure timely completion of works. He also directed the officials to adopt advanced construction technologies and best practices to improve asset durability, riding comfort, and long-term performance of highway corridors. He underscored the importance of well-maintained road infrastructure in enhancing regional connectivity, facilitating economic growth, promoting tourism, and improving commuter convenience. Minister of State for Road Transport and Highways, Harsh Malhotra, was also present during the review meeting.

**<><><> BISHAL/1747**

**SANJIO EP-II 25.06.2026**

**GOYAL-FTA-UK**

Commerce and Industry Minister Piyush Goyal has said, the Free Trade Agreement (FTA) with the UK is the most comprehensive agreement that India has entered into so far. Addressing the India Global Forum (IGF) UK-India Week in London today, Mr. Goyal said, sky is the limit in terms of

the economic benefits that will flow from the agreement. The minister reached the UK on a three-day visit to review the preparedness of both countries for the implementation of the India-UK Comprehensive Economic and Trade Agreement (CETA), which will enter into force from July 15. He exhorted businesses in both countries to seize the moment and set ambitious targets to boost the estimated 48-billion-pound annual bilateral trading partnership on the back of CETA. Mr Goyal, referring to the India-UK Free Trade Agreement, said the agreement is helping Indian industries evolve, become more competitive and complement businesses in the United Kingdom. He added that the agreement will further integrate both countries into global value chains and open new avenues for economic cooperation and growth.

**(BYTE - PIYUSH GOYAL -)**

Mr Goyal said that the two countries are steadily expanding cooperation across several key sectors, including defence and critical minerals. The Minister noted that India and the United Kingdom share a common commitment to combating terrorism and promoting global peace, stability and prosperity.

**(BYTE - PIYUSH GOYAL -)**

**<><>PARAS/PTI/ROHAN/SAKLEN/174**

**SANJIO DP-I 25.06.2026**

**EVE PREZ - VP - PM - KOLKATA**

President Droupadi Murmu, Vice President C.P. Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives in the collapse of a warehouse roof accident in Kolkata yesterday. In a social media post, President Murmu described the incident as extremely heartbreaking and conveyed her condolences to the bereaved families.

In his message, Vice President Radhakrishnan also expressed sorrow over the tragedy and prayed for the speedy recovery of those injured. **Meanwhile,** Prime Minister Narendra Modi announced an ex-gratia payment of two lakh rupees each for the next of kin of those who lost their lives in the accident and fifty thousand rupees each for the injured. He added that the state government is working round-the-clock to ensure all possible assistance to those affected.

**<><>ROHAN/SUPARNA/1527**

**SANJIO EP I 25.6.26**